

వీసీలో పాల్గొన్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఎన్నికల అధికారులు

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

పెద్దపల్లి, నవంబర్ 7: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ వీ నాయక్, దీపక్ మిశ్ర, ఆర్ బాలకృష్ణన్, డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అందించే దరఖాస్తులలో అధికంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తిరస్కరించామన్నారు. వీటిలో అత్యధికంగా సింగరేణి సంస్థ ఆవరణలో (గేట్ మీటింగ్) ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులు తిరస్కరించామని చెప్పారు. రాజకీయ పార్టీల, అభ్యర్థులు ఒకే సమావేశానికి పలుమార్లు దరఖాస్తు చేయడంతో మిగిలిన దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించామని తెలిపారు. వీసీ జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### రేపు ఓదెలలో సదస్సు

ఓదెల, నవంబర్ 7: ఈ నెల 9న ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల సదస్సును ఓదెల సబ్ స్టేషన్‌లో నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ మోహన్ తెలిపారు. వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో లోకల్ కోర్టు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, నూతన సర్వీస్‌ల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, బిల్లులు కేటగిరి మార్పు తదితర సమస్యలపై వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, నవంబర్7: సీఎం కేసీఆర్ నాయత్వంలో రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరేందుకు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన నాయకులు పెర్క రమేశ్, మర్రి శ్రీనివాస్, తూడి సతీశ్, పాలకేంద్రం చైర్మన్ వీరవేణి ఐలయ్య, వనపర్తి రాజేశ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సూర శ్యామ్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బీసీ సంఘం అధ్యక్షుడు గరిగంటి కుమార్ బాబు, బోయిని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ సదయ్య పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలి



ధాన్యాన్ని తూకం వేస్తున్న అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్ 7: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కోరారు. మండలంలోని చిన్నకల్వల పీఏసీఎస్ ఆధ్వ ర్యంలో చిన్నకల్వల, కొదురుపాక లో ఏర్పాటు కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డీసీవో శ్రీమాల, సీఈవో రమేశ్, అధికారులు, ఉన్నారు.

# ఆశీర్వాద సభకు తరలిన పల్లెలు



జూలపల్లి : సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాల్వశ్రీరాంపూర్ : సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్7: పెద్దపల్లిలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బస్సులు, ఆటోల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి తరలి వెళ్లిన బస్సులను ఎంపీపీ నూనేటి సంపత్ బీఆర్ఎస్ జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 10వేల మందిని తరలించినట్లు ఎంపీపీ పేర్కొన్నారు. జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్ కుమార్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ నిదాన పురం దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తరలివెళ్లారు.

**ఎలిగేడు నుంచి..**

ఎలిగేడు, నవంబర్ 7 : మండలం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రయివేటు వాహనాలు సమకూర్చుకుని బయలుదేరారు. జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుకా రాజనర్సయ్య, ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి, విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు తంగెళ్ల స్వప్నకుమార్, గోపు విజయేందర్‌రెడ్డి, చిలుముల సొమ్మి, పెద్దోళ్ల ఐలయ్య, దేవరనేని ప్రభావతి, రాచర్ల కొండయ్య రాజా తరలి వెళ్లారు.

**జూలపల్లి మండలం నుంచి...**

జూలపల్లి, నవంబర్ 7 : పెద్దపల్లిలో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు మొగురం రమేశ్, లోక రవీందర్‌రెడ్డి, పొలవేని సతీశ్, కొత్త శ్రీధర్, పూరెల్ల గంగయ్య, కన్నం రమేశ్, చొప్పరి శేఖర్, కొండపెల్లి కృష్ణమూర్తి, నాడెం మల్లారెడ్డి, తొగరు శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు బయలుదేరారు.

**ఓదెల నుంచి**

ఓదెల, నవంబర్ 7: పెద్దపల్లిలో నిర్వహించిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఓదెల మండల నుంచి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. మండలం నుంచి దాదాపు 10వేల మంది తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ నాయకులు బండారి ఐలయ్యయాదవ్, ఢిల్లీ శంకర్, పాకాల సంపత్‌రెడ్డి, సాత్తూరి రవి, ఓదెల నరేందర్, పోతర్ల శ్రీనివాస్, తోట చందు, కొల్లూరి రాజేశం, రాజు, రమేశ్ ఉన్నారు.



ఓదెల: సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



సుల్తానాబాద్ రూరల్ : సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

సుల్తానాబాద్ రూరల్, నవంబర్7: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు సుల్తానాబాద్ మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఇక్కడ ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి, బీఆర్ఎస్ నాయకులకు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల్లోని వివిధ గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వివిధ వాహనాల్లో తరలివెళ్లారు.